


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 22 నవంబర్ 2024    4 పేజీలు


### కుటుంబ సర్వేను వెంటనే పూర్తి చేసి
# డాటా ఎంట్రీ ప్రారంభించాలి
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
## - మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కామారెడ్డి**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే రానున్న రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి, డాటా ఎంట్రీ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి మండల ప్రజా పరిషత్, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వే పనులు ఎన్యుమారేషన్ బ్లాక్ వారీగా పూర్తి చేయాలని, అదేవిధంగా సేకరించిన వివరాల ఫారాలను ట్రంక్ పెట్టేల్లో భద్రపరచాలని, డాటా నమోదు ప్రారంభించాలని తెలిపారు.







అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్ లను, వారికి సహాయకులను నియమించుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 11 మండలాల్లో వంద శాతం ఎన్యుమరేషన్ పూర్తయిందని, మిగతా మండలాల్లో రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని (మిగతా 2లో)

### విధుల్లో రాణిస్తూ
# ఉన్నత స్థాయికి ఎదగాలి
## - పోలీస్‌గా జాతీయ సమగ్రతను కాపాడాలి
## - పోలీస్ పాసింగ్ ఔట్ పరేడ్‌లో ఎస్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్

**సూర్య నిజామాబాద్ బ్యూరో**

జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్‌కు మంచి గుర్తింపు ఉందని, విధుల్లో మంచిగా రానిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని తెలంగాణ ఎస్‌పిఎఫ్ డైరెక్టర్ జనరల్ డా. అనిల్ కుమార్ ఆకాంక్షించారు. ఎక్కడ పని చేసినను జాతీయ సమగ్రతను కాపాడాలని సూచించారు. సర్వీసులో ఉన్నత స్థాయికి ఎదిగి అన్ని పరీక్షలు రాసి ఉన్నత స్థాయికి ఎదగాలని, ఐ.ఎ.ఎస్.లుగా, ఐ.పి.ఎస్.,లుగా రావాలని ఆయన కోరారు. గురువారం నిజామాబాద్ జిల్లా ఎడ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్కంపేట లోని కమీషనరేటే శిక్షణ కేంద్రం నందు సైబరాబాద్ నుండి (మిగతా 2లో)







# నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత
## - పట్టభద్రుల ప్రతినిధిగా మండలిలో సమస్యలు పరిష్కరిస్తా
## - ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య ఆర్మూర్**

రానున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రధాన్యతను ఇస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేసారు. గురువారం ఆర్మూర్ పట్టణంలో పలువురు పట్టభద్రులను, న్యాయవాదులను కలసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు పలుకలాని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలాచోట్ల కోర్టులకు పక్క భవనాలు లేక, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని.. తాను ఎమ్మెల్సీగా గెలిచిన తరువాత అన్ని కోర్టులకు పక్క భవనాలను నియమిస్తామని అన్నారు...న్యాయవాద వృత్తి లోకి కొత్తగా వస్తున్న యువ న్యాయవాదులకు 5వేల గౌరవ వేతనంతో పాటు న్యాయవాదుల ప్రధాన డిమాండ్ అయిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుతో పాటు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇప్పించెందుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్ర వ్యాపంగా 317 జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను దృష్టిలో ఉంచుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యేవిధంగా కృషిచేసి వారికి బాసటగా (మిగతా 2లో)




# సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన అదనపు కలెక్టర్

**సూర్య కామారెడ్డి**

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రముఖుల వివరాలు నమోదు కార్యక్రమాన్ని నిర్వహి ంచడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం రోజున స్థానిక శాసన సభ్యులు కే. వెంకట రమణా రెడ్డి కుటుంబ వివరాలను సేకరించడం జరిగిందని (మిగతా 2లో)



### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
# ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి నియోజకవర్గనికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పంపిణి చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని పేదలు (మిగతా 2లో)



# ప్రభుత్వం ఇచ్చిన హామీలనునెరవేర్చాలి

## - తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్

**సూర్య కామారెడ్డి**



ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కామారెడ్డి జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరివి నర్సింలు బివిపేట్ మండల్ చెందిన కోరారు. గురువారం ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాన్సువాడ డివిసన్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు మరియు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం,సందర్భున్ని పురస్కారించుకొని ప్రభుత్వం అభయ హస్తంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు గౌరవనియ ఆదేశానుసారం పల్లె పల్లెనా , ముదిరాజ్ జెండా ఎగర వేయాడంతో పాటు మత్స్య కారుల జీవితాలను బాగుచేయడానికివెంటనే 1000కోట్ల రూపాయలు విడదల చేయాలని డిమాండ్ చేశారు.ముదిరాజుల గుండెల్లో చైతన్య నింపిన ఎజెండా... మొట్ట మొదటి సారి "ముదిరాజులే మత్స్యకారులు మత్స్యకారులే ముదిరాజులు" అనే నినాదంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని గురువారం నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ 10 సంవత్సరాల కిందట ఆవిర్భవించినట్లు ఆయన తెలిపారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ఆనాటి ప్రభుత్వన్నీ మెప్పించి. ఒప్పించి మత్సకారుల జీవితాలో గణనీయ మార్పులు తీసుకోని వచ్చిన "సంఘం" అని ఆయన వివరించారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ మాత్రమే ప్రతీ ముదిరాజ్ గుండెనుతాగిందన్నారు. బీసీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత 68 సంవత్సరాలకు భిన్నంగా 10 సంవత్సరాల కాలంలో సాధించినవి... సాధించాల్సింది ఇంకా ఎంతో ఉందన్నారు. అందు కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ప్రతీ గ్రామంలో ఎగుర వేశామన్నారు.గ్రామంలో పట్టణంలో జిల్లా మండల కేంద్రంలో ముదిరాజ్ జెండా ఎగర వేసి మరియు ర్యాలీలు సంబరాలు జరిపామన్నారు.ప్రతీ ముదిరాజ్,కుటుంబానికి చెందిన అర్హత ఉన్న వ్యక్తికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లో సభ్యత్వం కల్పించాలని కోరారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు మరియు ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షులకు గ్రామ అధ్యక్షులకు, సంఘ సభ్యుల ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## నూతనంగా నియామకమైన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి పంపిణీ చేసిన డిటీవో

**సూర్య కామారెడ్డి**



నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయుల వేతనాలను 10వ తేదీ నుండి చెల్లించే విధంగా పిఆర్టియు రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు క్లారిఫికేషన్ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ వారు రాష్ట్ర ఫైనాన్స్ శాఖను సంప్రదించడమైనది. ఇట్టి విషయంలో సంబంధిత అధికారులు త్వరలో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.కావున అక్టోబర్ నెల వేతనాల సప్లమెంటరీ బిల్లుల సమర్పణ తేదీని 25 నవంబర్ తేదీ వరకు పొడిగించడానికి అలాగే నవంబర్ నెల వేతన బిల్లులను ఈ నెల ఆఖరి వరకు సమర్పించే విధంగా వెసులుబాటును కల్పించి నూతన ఉపాధ్యాయుల వేతనములు పొందే విధంగా సహకరించగలరని పిఆర్టియు కామారెడ్డి జిల్లా శాఖ కామారెడ్డి జిల్లా DTO కి వినతి పత్రాన్ని అందించిన సందర్భంగా DTOస్పందించి ఒప్పుకోవడం జరిగిందని పి ఆర్ టీ యూ నాయకులు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందే పారదర్శకంగా ట్రెజరీ ఐడి నంబర్స్ ని ఇప్పించిన DTO కి వారి సిబ్బందికి PRTU కామారెడ్డిసంఘ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాణిక్యం, గోవర్ధన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నర్సారెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్, శ్రీనివాస్, బసంత్ రాజ్, స్వామి పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, లింగంపేట్**

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకులు బాధితుల ఇంటింటికి వెళ్లి చెక్కులు అందజేశారు.లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ చేతుల మీదుగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల 9 మంది లబ్ధిదారులకు 17 లక్షల 70 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.వీరితోపాటు పోల్కంపేట్ గ్రామంలో గ్రామ అధ్యక్షుడు అజయ్ కుమార్,సమన్వయ కమిటీ సభ్యులు మనిగిరి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు 25 వేల 5 వందల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు వంజరి ఎల్లమయ్య,కాంగ్రెస్ నాయకులు దూరిసెట్టి అశోక్,సాయికుమార్, కుమ్మరి రాజు పోల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్,మాజీ మున్సిపల్ చైర్మన్‌లను కలిసి సమస్యలు తెలియచేసిన అజామాబాద్ యువ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అజాంబాద్ గ్రామ యువ నాయకులు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురు వారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాం రెడ్డిని, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల గురించి వివరించారు అందుకు స్పందించిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారించే విధంగా కృషి చేస్తామని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అద్యక్షులు కుమ్మరి పండరి, గండ్ల జీవన్, కుమ్మరి శ్రీనివాస్, రాగులు లచ్చయ్య, చంద్రయ్య, దుర్గయ్య, కుమ్మరి విఠల్, చెన్నబోయిన నాగరాజు, తుపాకీ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాలి


**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలంలోని బెజ్జోర, బడా భీమ్‌గల్ కప్పలవాగు నుండి యదేచ్చగా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని బి. ఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు.మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి ,తహసీల్దార్ షబ్బీర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగుల్లోంచి తీసిన ఇసుక ను ఆర్మూర్, మామిడిపల్లి, నిజామాబాదు, హైదరాబాద్ లకు తరలిస్తున్నారని ఆరోపించారు. తద్వారా ప్రభుత్వానికి లక్షల రూపాయల నష్టం వస్తుందన్నారు. భీంగల్, బడా భీంగల్ వాగుల్లో మాత్రం ప్రభుత్వ అనుమతి ఉందని, బెజ్జోరా వాగు నుండి ఇసుక తీసేందుకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. ఇప్పటికే ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని తహసీల్దార్, సీఐ, ఆర్మూర్ ఆర్డీవో, ఏసీపీ లకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. పిర్యాదు చేసినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇసుక అక్రమ రవాణా అడ్డుకునే వారిపై దాడులకు దిగుతున్న వారిపై చర్యలు తీసుకొని, ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ చౌట్పల్లి రవి, శర్మ నాయక్, మొయిస్ కౌన్సిలర్లు బొదిరే నర్సయ్య, సతీష్ గౌడ్, నాయకులు రజాక్, ముత్తన్న, పర్స నవీన్, తుక్కాజీ నాయక్, సురేష్, జిందం రాజేష్, పతాని లింబాద్రి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ కి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## పెద్దమ్మ ఆలయం వద్ద జెండా ఆవిష్కరించిన మత్స్యకారులు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో గురువారం పెద్దమ్మ ఆలయం వద్ద మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడు తలారి బొందయ్య జండా ఆవిష్కరించారు. మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. మత్స్యకారులందరు ఐక్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోరిపోతు సాయిలు,కార్యదర్శి యాదగిరి, కోశాధికారి బాసు మొగులయ్య, మర్రి మల్లేశం,నీల బాలయ్య,దూరిశెట్టి సాయిలు,తలారి నాగరాజు, తలారి సాయిబాబా మత్స్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ఆధ్వర్యంలో

## అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు..

### - 18,వేల రూపాయల శాశ్వత విరాళం..!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప మాల మాలాధారణ స్వాములకు భిక్ష (అన్న ప్రసాద వితరణ)ఏర్పాటు చేశారు ఈ బిక్షా కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ పూజారి ముత్యాల శ్రీనివాస్ రావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పూజా కార్యక్రమాలు చేసి అనంతరం స్వాములకు అన్ని రకాల వంటకాలను వండించి స్వయంగా మాజీ ఎంపీపీ నక్కగంగాధర్ స్వాములకు భిక్షను అందజేశారు అనంతరం అయ్యప్ప ఆలయ ఉపాధ్యక్షులు కృష్ణ రెడ్డి గురు స్వామి, ప్రధాన కార్యదర్శి వి రాజేందర్ నాథ్ గురు స్వామి సమక్షం లో 18 వేల రూపాయలను అందించారు ఈ కార్య క్రమం లో ఆలయ కమిటీ ప్రతినిధులు హనుమంతప్ప గురుస్వామి, నగేష్ గురుస్వామి ,కొండం గారి రాములు స్వామి, మురళీ గురు స్వామి, సాయిలు గురు స్వామి, సంతోష్ స్వామి,తో పాటు కన్నే స్వాములు వున్నారు మణికంఠ ని ఆశిస్తూలు పొందారు ఈ కార్య క్రమం లో మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ,నక్క రాజేందర్, పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్లో సహచట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లోని మోడల్ హై స్కూల్ లో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ గాంధీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ సలీం పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు చట్టం 2005 తో పాటు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు కొత్త చట్టాల గురించి , బి ఎన్ ఎస్ , బి ఎన్ ఎస్ ఎస్ , బి ఎస్ ఏ పై అవగాహన కల్పించారు,అనంతరం సందర్భంగా ఈక శ్రీనివాస్రావు న్యాయవాది మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు విధానాన్ని మొదటి అప్పీళ్లు రెండవ ఆపిల్ విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెగ్గేల రాజు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు ఈ సందర్భంగా వారు కూడా సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కల్పించారు.అలాగే లింగమయ్య కామారెడ్డి జిల్లా సలహాదారులు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత జవాబుకు దారిదనం కలిగి ఉండాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు మరియు సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మదర్ భాష, సిహెచ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..



# విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎస్ఈ శ్రవణ్ కుమార్

సూర్య కామారెడ్డి




విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించాలన్న సంకల్పంతో టోల్ ఫ్రీ నంబర్ 1912 అన్ని ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రిస్తున్నామని కామారెడ్డి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ తెలిపారు . ప్రజలకు మరింత చేరువలో 1912 టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందని వ్యక్తం చేశారు. వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఈ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు. విద్యుత్ సమస్యల అన్నింటికీ పరిష్కారం 1912 టోల్ ఫ్రీ నంబర్ నిలుస్తుందని అన్నారు.కార్పొరేట్ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ నంబర్ సేవలు నిర్వహించబడుతున్నాయని అన్నారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు . ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు , విద్యుత్ సరఫరాలో ఏటువంటి ఇబ్బందులు తలెత్తిన , బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న , ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు , క్యాటగిరి మార్పు , లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ఇందులో భాగంగా విద్యుత్ వినియోగ దారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాద ను నమోదు చేసి , నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళ్తుంది , అలాగే ఫిర్యాదు దారునికి మెసేజ్ రూపంలో సంబంధిత అధికారికి పంపడం జరుగుతుందని తెలుపుతారు. అట్టి ఫిర్యాదు ఆ అధికారి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారన్నారు. . 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహించడం జరుగుతుందన్నారు . సమీక్షా చేయడం వలన త్వరిత గతిన సమస్యలు పరిష్కారం అవుతాయా ని వివరించారు .వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని తెలి పారు . వినియోగ దారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు . అలాగే రైతులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అతి జాగ్రత్తగా వ్యహరి ంచాలని ఎట్టి పరిస్థితి లో కూడా విద్యుత్ సంబంధిత పనులు చేయకూడదని తెలుపుతు న్నామని అన్నారు . విద్యుత్ అధికారుల దృష్టి కి తప్పనిసరిగా విద్యుత్ సమస్యలు తీసుకురావాలని కోరారు .

### ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య సదాశివనగర్



జిల్లాలోని మహిళలు ఇందిరా క్రాంతి పథకం ద్వారా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సదాశివనగర్ జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వ్యాపార రంగంలో రాణించాలని, అన్నారు. మండల సమైక్య సభ్యులచే క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు స్వయంగా వ్యాపారం చేయడం ద్వారా మరింత ఆదాయం సమకూర్చుకొన వచ్చని తెలిపారు. ప్రతీ రోజూ తయారు చేసే వంటకాలు, రోజువారీ గిరాకీ, తదితర విషయాలు సభ్యురాలు సుజాత తెలిపారు. రోజుకు 3 వేల నుండి 4 వేల వరకు సంపాదిస్తున్నామని, టిఫిన్స్ తయారు చేయడానికి మాస్టర్ ను ఏర్పాటుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జడ్పీ సీఈవో చందర్,మండల ప్రత్యేక అధికారి,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీపీఎం రమేష్ బాబు, మహిళా సభ్యురాల్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి

సూర్య మాక్లూర్




పేద ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు గురువారం మాక్లూర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆకుల శేఖర్ కు ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. పేద ప్రజలకు విద్య,వైద్యం,ఉపాధి,భూమి,ఇండ్లు అందించాలని కోరారు. అర్హులైన పేద ప్రజలను ఆదుకోలేని లేనియెడల వేలాది మందితో రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడతామని డి ఎస్ పి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్,పుల్లూరి కిషన్,శ్రీహరి, నర్సయ్య, భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు
## పంపిణీ చేసిన ప్రభుత్వ సలహాదారు

సూర్య- బిక్కనూర్



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన వారు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరో గ్య తెలంగాణ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల య సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు భీమ్ రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షుడు చిత్తడి సుధాకర్ రెడ్డి, రామే శ్వర్ పల్లి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

సూర్య కామారెడ్డి




ప్రపంచ మత్య కారులడే సందర్భంగా గురువారం రోజున ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి నందు ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా కామారెడ్డి డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ అయినటువంటి శ్రీపతి అలానే మరి కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ కే విజయ్ కుమార్ అలాగేవైస్ ప్రిన్సిపల్ కిష్టయ్య అలానే మరి డిపార్ట్మెంటల్ హెచ్ఓడి అయినటువంటి తిరుమల మల్సూర్ అదేవిధంగా ఐపిఎస్సి కోఆర్డినేటర్ జయప్రకాష్ లైఫ్ సైన్స్ ఇన్చార్జి దినకర్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి హిందీ శ్రీనివాస్ అదేవిధంగా మరి డిపార్ట్మెంట్ ఫిషరీస్ అండ్ జువాలజీ నుంచి మానస పవన్ కుమార్ అదేవిధంగా కామారెడ్డి ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుంచి జైరాం ప్రవీణ అరుణ రైతులు తదితరులు సభలో పాల్గొని ప్రసంగించారు.చేపల పెంపకం గురించి,పెంపకంలో పెరుగుతున్న చేపలకు వచ్చే వ్యాధులు గురించి అదే విధంగా చేపల ద్వారా మనం వివిధ రకాల లాభాలు పొందవచ్చని మరియు చేపలను పెంచడం చాలా సులువైన పద్ధతిని వివిధ రకాల ఆలోచనలు తెలియజేశారు. మరి ముఖ్యంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీ విజయ్ కుమార్ కాలేజీ ప్రావీణ్యంలో చేపల యొక్క పెంపకం గురించి దానికి తగ్గ వసతులు గురించి జిల్లా అధికారి అయిన శ్రీపతి తోటి వివిధ రకాలుగా చేపల పెంపకం గురించి అడిగి తెలుసుకుని విద్యార్థులు బాగోగులు గురించి ఆలోచించడం జరిగింది. అదేవిధంగా శ్రీపతి జిల్లా ఫిషరీస్ అధికారి అయినటువంటి వీరు ఈ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా చాలా రకాలుగా ఉపయోగాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇంకా ఐక్య సి కోఆర్డినేటర్ అయినటువంటి జయప్రకాష్ శ్రీనివాస్ దినకర్ విద్యార్థులకి చేపల యొక్క ఉపయోగాలు వివరించడం జరిగింది.

## ఘనంగా అంతర్జాతీయ మత్స్యశాఖ దినోత్సవం

సూర్య- బిక్కనూర్



అంతర్జాతీయ మత్స్య శాఖ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని జంగంపల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మత్స్యశాఖ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ముదిరాజ్ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, కానీ కార్పొరేషన్ కు మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. అలాగే ముదిరాజు కులస్తులను బిసి ఏలోకి మార్చాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ కులస్తులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రాములు, సీనియర్ న్యాయవాదులు నంద రమేష్, గజ్జల బిక్షపతి, సంఘ సభ్యులు పసుల రమేష్, చెన్నయ్య, మహేష్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## 26న కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన

### - కార్మిక, రైతు సంఘాల జేఏసీ పిలుపు

సూర్య నిజామాబాద్ బ్యూరో




నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు కార్యక్రమాలు నిర్వహించాలని కార్మిక, రైతు సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 26న జరిగే నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ సంఘాల ఐక్య కార్యకరణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. దాసు, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య లు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. రైతు ఉద్యమ సమయంలో దేశ రైతాంగానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, ఉచిత నాణ్యమైన విద్యా, వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి చర్యలను ఆపాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు జేఏసీ నాయకులు కోరారు. ఉద్యోగ ఆరోగ్య భద్రత కల్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేయం జిల్లా బాధ్యులు వి. ప్రభాకర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో ఇందిర మహిళా శక్తి
## భవన నిర్మాణం పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్య కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాతీయ రహదారి నెంబర్ 44 ప్రక్కన గల సర్వే నెంబర్ 527 లో ఒక ఎకరం భూమి కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. మహిళాశక్తి భవన నిర్మాణానికి ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, డిపిఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## 25న పాలెంలో లక్ష దీపోత్సవం...
## హరిహరుల కళ్యాణోత్సవం

సూర్య మోర్తాడ్



కార్తీక మాసోత్సవంలో భాగంగా మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని హరిహర ఆలయంలో ఈ నెల 25 న లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామ వైదిక పురోహితులు సాహసం రంజిత్ శర్మ తెలిపారు. వచ్చే సోమవారం అనగా 25 న హరిహర ఆలయంలో సాయంత్రం ఐదున్నర గంటలకు భక్తుల ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే వేదిక పైన అన్నపూర్ణ సహిత మహాదేవ స్వామి వారి కళ్యాణం, శ్రీదేవి భూదేవి సహిత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాలను వైభవంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై హరి హరుల కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.